అక్బర్ (1556-1605)

→ అక్బర్ సంరక్షకుడు బైరాంఖాన్.

→ " ఉపాధ్యాయుడు/గురువు - అబ్దుల్ లతీఫ్ [ఇతను అక్బర్‌కు సులేకుల్/సర్వమత సౌభ్రాతృత్వాన్ని బోధించాడు]

→ " పెంపుడు తల్లి మహం అంగా / దాది

1556 → 2వ పానిపట్టు యుద్ధంలో బైరాంఖాన్ హేమూను వధించిన తర్వాత అక్బర్ మొఘల్ చక్రవర్తి అయ్యాడు.

→ ఈ సందర్భంగా అక్బర్ బైరాంఖాన్‌కు ఖాన్‌బాబా అని బిరుదు ఇచ్చాడు.

→ అక్బర్ పట్టాభిషేకం పంజాబ్‌లో కలనౌర్ లో జరిగింది.

1560 → బైరాంఖాన్ తిరుగుబాటు చేసాడు. కానీ అతను అణిచివేయబడి మక్కాకు పంపాడు. మార్గ మధ్యంలో బైరాంఖాన్ ఒక పఠాన్ చే హత్యకు గురైనాడు.

1562 → బానిసత్వాన్ని రద్దు చేసాడు.

1563 → తీర్థయాత్రలపై పన్నును రద్దు చేసాడు.

1564 → జిజియా అని మత పన్ను రద్దు చేసాడు.

1571 → రాజధానిని ఆగ్రా నుంచి ఫతేపూర్ సిక్రీకి మార్చాడు.

1575 → ఇబాదత్ ఖానా అని ప్రార్థనా మందిరం నిర్మించాడు.

1576 → హల్దీఘాట్ యుద్ధంలో అక్బర్ మన్సబ్‌దార్ మాన్‌సింగ్, మేవాడ్ పాలకుడు రాణా ప్రతాప్ సింగ్‌ను ఓడించాడు.

1579 → గుజరాత్ పై విజయానికి గుర్తుగా ఫతేపూర్‌సిక్రీలో బులంద్‌దర్వాజా నిర్మించాడు.

1581 → ఇబాదత్ ఖానాలో మత చర్చలు అంతమయ్యాయి.

1582 → దీన్-ఇ-ఇలాహీ/తౌహిద్-ఇ-ఇలాహీ అనే నూతన మతం ప్రారంభించాడు.
[షేక్ ముబారక్ రూపొందించిన మహ్జర్ ఆధారంగా]

1601 → అక్బర్ చివరి దండయాత్ర అసీర్‌ఘడ్ కోట.

1605 → అక్బర్ మరణం. (Normal Death)

→ ఇతని

అక్బర్ ఆస్థానంలో ప్రముఖులు

అబుల్ ఫజల్ :- అక్బర్ నామా / ఐనీ-అక్బరీ [ఆస్థానకవి]

అబుల్ ఫైజీ :- అబుల్ ఫజల్ సోదరుడు
భగవద్గీతను పారశీకంలోకి అనువదించాడు.

బదౌని :- ఆస్థాన చరిత్రకారుడు → ముంతఖబ్-ఉత్-తవారిఖ్

తోడర్ మల్ :- రెవెన్యూ మంత్రి. ఇతని సలహామేరకు అక్బర్ జబ్తి/దహసాలా/ బందోబస్త్ విధానాన్ని ప్రవేశపెట్టాడు.

→ ఈ విధానం ప్రకారం ఒక భూమి యొక్క శిస్తు ఆ ప్రాంతంలో గత 10 సం.ల్లో పండిన పంట, మార్కెట్ ధర ఆధారంగా నిర్ణయిస్తారు. (దహసాలా)

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

తాన్ సేన్ :- ఇతని ప్రసిద్ధ సంగీత కారుడు.
→ ఇతను గ్వాలియర్ కు చెందినవాడు.
→ ఇతను మేఘ్, హిందోళ్, జాగదీపిక రాగాలు రచించాడు.

బీర్బల్ :- ఇతను ప్రసిద్ధ విదూషకుడు.(హాస్యకారుడు)(Court Jester)
→ ఇతను మన్సబ్ దార్ కాదు.
→ అక్బర్ యొక్క దీన్-ఇ-ఇలాహిలో చేరిన మొదటి వ్యక్తి.

భగవాన్ దాస్, → ఇరువురూ ఉన్నత మన్సబ్ దార్లు.
మాన్ సింగ్

అబ్దుల్ రహీమ్ ఖాన్-ఇ-ఖానా :- బైరాం ఖాన్ కుమారుడు.
→ ఇతను జహంగీర్ గురువు.
→ బాబర్ నామాను టర్కీ భాష నుండి పర్షియన్ లోకి అనువదించెను

ఖ్వాజా అబ్దుల్ సమద్ – చిత్రకారుడు.
→ ఇతని కలం పేరు షరీన్ కలమ్ [తియ్యని కలం]

మహమ్మద్ హుస్సేన్ కాశ్మీరి ⇒ లిఖిత కారుడు.
→ ఇతని కలం పేరు జరిన్ కలమ్ [బంగారు కలం]

అక్బర్ మన్సబ్దారి విధానం :-

→ ఇది మొఘలుల మిలటరీ వ్యవస్థ.
→ దీని 1570లో అక్బర్ ప్రవేశపెట్టారు.
→ ముఖ్యంగా మూడు రకాల మన్సబ్ దార్లు ఉండేవారు.

1) మన్సబ్ దార్ – 500 కంటే తక్కువ సైనికులకు అధిపతి.
2) అమీర్ – 500 – 2500 మంది " "
3) అమీర్-ఇ-ఆజమ్ – 2500 – కంటే ఎక్కువ " "

→ అశ్వదళంలో 3 రకాల అధిపతులు ఉండేవారు.

1) సే అస్పా – 3 గుర్రాలు ఉంటాయి.
2) దు అస్పా – 2 " "
3) నీమ్ సవార్ – 1 " "

→ అక్బర్ కాలంలో అత్యధిక మన్సబ్ దార్ ర్యాంక్ - 7000
→ 7000 Rank పొందిన ఇద్దరు మన్సబ్ దార్లు – మాన్ సింగ్/ మీర్జా అజీజ్ కోకా.

దీన్-ఇ-ఇలాహి :-

→ అక్బర్ తన గురువు అబ్దుల్ లతీఫ్ బోధించిన సులేకుల్ ఆధారంగా దీన్-ఇ-ఇలాహి ప్రకటించాడు.
→ ఈ మతాన్ని ప్రకటించక ముందు అక్బర్ ఇబాదత్ ఖానాలో మత చర్చలు నిర్వహించాడు.
→ ఈ మత చర్చల్లో పాల్గొన్నవారు 1) హిందూమతం – పురుషోత్తమ, దేవి.
2) క్రిస్టియానిటీ – ఆక్వావివా, మాన్సరేట్.
3) జైన మతం – హరవిజయ సూరి (జగద్గురు) బిరుదు.

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

→ అక్బర్ దీన్-ఇ-ఇలాహీ ప్రకటించిన తర్వాత ఇస్లాం-ఖ-కామిల్ బిరుదు పొందాడు.

నిర్మాణాలు:-

1) ఆగ్రా కోట → ఇది భారత్‌లో అతి పెద్దదైన కోట.

→ దీనిని రాజపుత్రుల కోటల ఆధారంగా నిర్మించాడు.

→ దీనిలోపల ముఖ్య కట్టడాలు
1. అక్బరి - మహల్
2. జహంగీరి మహల్
3. ముసామన్ బుర్జ్.
4. అమరసింహ ద్వారం
5. ఎలిఫెంట ద్వారం / (అమర్ గేట్)

2) ఫతేపూర్ సిక్రీ → ఆగ్రాకు దగ్గరలో ఉంది

→ దీనిలో ముఖ్య కట్టడాలు
1. బులంద్ దర్వాజా
2. ఇబాదత్ ఖానా [ప్రార్థన మందిరం ...]
3. పంచ్ మహల్ [బౌద్ధ మత ప్రార్థనా ఆకృతి]
4. జోద్ బాయి ప్యాలెస్.
5. బీర్బల్ భవనం.
6. టర్కీ సుల్తానా ప్యాలెస్.

జహాంగీర్ (1605-27)

1605 → సలీం జహంగీర్ అనే బిరుదును పొంది మొఘల్ చక్రవర్తి అయ్యాడు.

→ అదే సం॥లో 12 ఇస్లామిక్ చట్టాలను ప్రకటించాడు.

1606 → సిక్కుల 5వ గురువు అర్జున్ దేవ్ ను ఉరి తీయించాడు.

1608 → East India Company రాయబారి హాకిన్స్ జహంగీర్ ఆస్థానం

1611 → నూర్జహాన్‌ను వివాహమాడాడు.

1615 → బ్రిటిష్ రాయబారి సర్ థామస్ రో ఇతని ఆస్థానం సందర్శించాడు.

1626 → జహంగీర్ జనరల్ మహబత్ ఖాన్ తిరుగుబాటు చేసి జహంగీర్‌ను బంధించాడు. ఈ సమయంలో నూర్జహాన్ కీలక పాత్ర పోషించి, జహంగీర్‌ను విడిపించి - మహబత్ ఖాన్ ను అణచివేసింది.

1627 → జహంగీర్ మరణం.

→ జహంగీర్ కాలంలో చిత్రలేఖనం అత్యున్నతంగా అభివృద్ధి చెందింది.

→ ఇతను ఆస్థానంలో బంగారు గంటను ఏర్పాటు చేసినాడు.

→ పొగాకును నిషేధించాడు.

→ తన స్వీయ చరిత్ర జహంగీర్ నామాను రచించాడు.

→ అక్బర్ సమాధిని సికిందరా వద్ద నిర్మించాడు.

నూర్జహాన్:-

→ అసలు పేరు మెహరున్నీసా.

→ మొదటి భర్త షేర్ ఆఫ్గన్ } వీరికి జన్మించిన కుమార్తె లాడ్లీ బేగం

→ తండ్రి ఘియాజ్ బేగ్ బిరుదు [ఇతిమాదుద్దౌలా]

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

→ తన సోదరుడు అసఫ్ ఖాన్.
→ తన తండ్రి జ్ఞాపకార్థం ఇతిమద్దౌలా అనే సమాధిని ఆగ్రా వద్ద నిర్మించెను
[పూర్తిగా పాలరాతితో నిర్మించబడిన మొ.మొ. కట్టడం]
→ ఈ కట్టడంలో మొ.మొ. సారిగా పియత్రాదుర విధానం ఉపయోగించబడింది.
[గోడలపై ఖురాన్ శ్లోకాలను, ఇతర చిత్రాలను చెక్కడాన్ని పియత్రాదుర అంటారు]
→ ఈమె గులాబీల నుండి మొదటి సారిగా సుగంధం (సెంటు) తయారుచేసింది.
→ ఈమె తన కుమార్తె లాడ్లీ బేగంను షహ్రియార్ కిచ్చి వివాహం చేసింది. (చిన్నవాడు)
→ ఈమె నూర్జహాన్ జుంటాను ఏర్పాటు చేసింది. ఇందులో ప్రభువులు నూర్జహాన్, అసఫ్ ఖాన్, షాజహాన్, షహ్రియార్ మొ.వారు.

షాజహాన్ [1628 - 1658]

1628 → ఖుర్రం షాజహాన్ అనే బిరుదుతో ఢిల్లీ సింహాసనం అధిష్టించాడు.
→ 1627-28లో జరిగిన సింహాసన వారసత్వ యుద్ధంలో షాజహాన్ షహ్రియార్ను ఓడించెను
1631-53 → తాజ్ మహల్ నిర్మాణం.
1649 → కాందహార్ శాశ్వతంగా భారతదేశం నుండి వేరు చేయబడింది.
1658 → ఔరంగజేబు షాజహాన్ను తొలగించి మొఘల్ చక్రవర్తి అయ్యాడు.
షాజహాన్ ఆగ్రా కోటలో బంధించబడ్డాడు.
1666 → షాజహాన్ మరణించాడు.
→ ఇతను మన్సబ్దారీ విధానంలో షెమాహానా / నెలవారీ జీతం విధానం ప్రవేశపెట్టాడు.
→ వస్త్ర పనులలో జరీ (కలం పని) ప్రవేశపెట్టాడు.

కట్టడాలు:-

1) తాజ్ మహల్:- దీని ఆర్కిటెక్చర్ - ఉస్తాద్ లహోరి, సహాయకుడు ఉస్తాద్ ఈసా.
→ ఇది ముంతాజ్ మహల్ సమాధి.
→ ముంతాజ్ మహల్ అసలు పేరు అర్జుమంద్ బాను బేగం.
→ ఈమె బిరుదు - మాలిక్ - ఇ - జమాని.
→ దీని నిర్మాణంలో అతి పెద్దదైనది మధ్యలో ఉన్న గుమ్మటం.
→ దీని ప్రత్యేకత చెక్కుడు పనులతో నిర్మించారు. (భూకంపాల నష్టం లేని)

2) ఎర్రకోట :- ముంతాజ్ను మొదట బెర్హాన్పూర్ (MH) లో పూడ్చారు.
→ దీని శిల్పి హమీద్.
→ దీనిలో నిర్మాణాలు:- 1) హీరామహల్ -
2) మోతీమహల్ -
3) రంగ్ మహల్ - అతి సుందరమైనది.
4) శీష్ మహల్ -
5) పెరల్ మాస్క్ - ఔరంగజేబు నిర్మించాడు.
6) దివాన్-ఇ-ఖాస్ → private chamber

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com